# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## ఘోర రోడ్డు ప్రమాదం

- వ్యక్తి మృతి



2లో..



# లోకల్ ఫైట్‌కు.. అంతా రెడీ..!

రాష్ట్రమంతా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పై ఉత్కంఠనెలకొన్నది. ఒకవైపు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు. మరోవైపు ఓటు వేయాలనుకునే ప్రజలు, ఇంకోవైపు గెలిచి తీరాలనే పట్టుదలలో పార్టీలు.. ఇలా ఆయా స్థాయిల్లో ఎదురుచూపులు మొదలయ్యాయి. ఎన్నికలను నిర్వహించాల్సిన స్టేట్ ఎలక్షన్ కమిషన్ సైతం ఏర్పాట్లలో నిమగ్నమైంది. పథకాల అమలుకు కోడ్ అడ్డంకులు కూడా లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం వెలువడగానే షెడ్యూలు విడుదల చేసి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన కసరత్తు మొదలుపెట్టింది. నాలుగైదు రోజుల్లో ఈ విషయంలో ఒక నిర్ణయం వెలువడుతుందని తెలుస్తున్నది.

- రేపో మాపో ఓటర్ల జాబితా !
- నాలుగైదు రోజుల్లో షెడ్యూల్
- పంచాయతీ ఎన్నికలపై స్టేట్ ఎలక్షన్ కమిషన్ దృష్టి

2లో..

కోదాడ, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్):

## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



2లో..

## చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు

2లో..

- మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంబిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు.



## కులగణనను రీ సర్వే చేయాలి


- బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని డిమాండ్



**హైదరాబాద్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** ప్రభుత్వం కులగణనను రీ సర్వే చేయాలని, రెండోసారి సర్వే చేస్తే ప్రజల్లో ఎలాంటి అయోమయం ఉండదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో గురువారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంతో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులతడకగా ఉందన్నారు. సర్వే లెక్కలలో ఎలాంటి స్పష్టత లేదన్నారు.ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు.'2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో 62 లక్షల మంది జనాభా తగ్గింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అని తలసాని అన్నారు.

## సుపారీ గ్యాంగ్‌తో మమత హత్య

### కేసును ఛేదించిన పోలీసులు



**కరీంనగర్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది.

వివరాలు 2లో..

## ఘోర రోడ్డు ప్రమాదం : వ్యక్తి మృతి

**వెల్గటూర్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని గుళ్ళకోట గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికుల కథనం మేరకు.. రాజారాం పల్లి గ్రామం నుండి జగిత్యాల వైపుకు వెళ్తున్న టిప్పర్ ఎదురుగా రాజారాం పల్లి వైపు వస్తున్న బైక్ ను బలంగా డీ కొని,ద్వి చక్ర వాహన దారుడి తల పై నుండి వెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి ఎండ పల్లి గ్రామానికి చెందిన చీకటి వెంకటేష్(46) గా గుర్తించారు.భారీ లోడ్ తో వెళ్తున్న టిప్పర్ టైర్లు వ్యక్తి తల పై నుండి వెళ్ళడంతో తల చిట్లిపోయి కేవలం మొండం తో ప్రమాద స్థలం భీతా వహంగా తయారైంది.టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై ఉమసాగర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతుడికి  కుమార్తె(18),కుమారుడు(13) ఉన్నారు.ప్రమాదానికి రోడ్డు పక్కన గత కొన్ని రోజులుగా తవ్వుతున్న కేబుల్ లైన్  పనులే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

- **పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం**
- **పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం**
- **ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం**
- **పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి**

**హైదరాబాద్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు.  పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడిరచారు.  పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేవిరీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విరీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. 'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఢల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్  అన్నారు.

# లోకల్ ఫైట్‌కు అంతా రెడీ!



ఈలోపే రెండు మూడు రోజుల్లో ఓటర్ల జాబితాను విడుదల చేసే అవకాశం ఉన్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం నుంచి సమాచారం అందగానే షెడ్యూల్ ప్రకటించడానికి వీలుగా కమిషన్ స్టాఫ్ సిద్ధమవుతున్నారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, భవనాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, సిబ్బంది కి సమకూర్చాల్సిన సామాగ్రి, బ్యాలట్ పేపర్ల ముద్రణ, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ బాక్సు లను రెడీ చేసుకోవడం.. ఇలాంటి ఏర్పాట్లన్నీ దాదాపుగా కొలిక్కి వచ్చినట్లు కమిషన్ వర్గాలు సూచనప్రాయంగా తెలిపాయి.

**వార్డులవారీ జాబితాలు రెడీ**

కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ ఏడాది జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండి ఓటర్లుగా నమోదైన వివరాలన్నింటినీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం ఇప్పటికే తుది జాబితా రూపంలో విడుదల చేసింది. వాటి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ సైతం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వార్డులవారీ ఓటర్ల జాబితాను రెడీ చేసుకున్నది. ఎన్నికల నిర్వహణ కు అవసరమయ్యే సిబ్బందిని పోలింగ్ కేంద్రాల సంఖ్యకు అనుగుణంగా వివిధ డిపార్టుమెంట్ల నుంచి సమకూర్చుకునేలా గ్రౌండ్ ప్రిపేర్ చేసు కున్నది. అవసరమైన ట్రెయినింగ్ ప్రక్రియను కూడా వీలైనంత తొందరగానే పూర్తి చేయవచ్చ నే ధీమాను ఆ వర్గాలు వ్యక్తం చేశాయి. ప్రభు త్వం నుంచి సమాచారం అందగానే షెడ్యూలు విడుదల మొదలు కౌంటింగ్ వరకు మొత్తం ప్రక్రియను మూడు వారాల్లో పూర్తి చేయగల మన్న అంశాన్ని ఆ వర్గాలు నొక్కిచెప్పాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓటర్ల జాబితా ప్రక్రియను గతేడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లోనే అప్పటి వివరాల ఆధారంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పూర్తయింది. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పంచాయతీలకు వార్డులవారీగా కూర్పు ప్రక్రియ పూర్తయింది. కానీ అప్పట్లో వివాదంలో ఉన్న 11 జిల్లాల్లో ని 64 గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా విడుదల ప్రక్రియ మాత్రం నిలిచిపోయింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంల పంచాయతీరాజ్ డిపార్టుమెంటు డైరెక్టర్ ఆదేశాల మేరకు వాటి జాబితాలను కూడా ఈ ఏడాది జనవరి 1వ తేదీన ప్రామా ణికంగా తీసుకుని సిద్ధం చేయాలని స్టేట్ ఎల క్షన్ కమిషన్ ఆ జిల్లాల పంచాయతీరాజ్ అధి కారులను తాజాగా ఆదేశించింది. ఫోటోలతో కూడిన వార్డులవారీ ఓటర్ల జాబితాలు నేడు రెడీ కానున్నాయి.

**ఉమ్మడి నల్లగొండ జిల్లాను శాసించేది ఆమె..**

ఉమ్మడి జిల్లాలోని 12 శాసనసభా నియోజవకర్గాలకు1,63,142 మంది పురుష ఓటర్లు, 15,11,939 మంది మహిళా ఓటర్లు నమోదయ్యారు. ట్రాన్స్ జెండర్లు 205 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారు. 12 నియోజకవర్గాల్లో దేవరకొండ అత్యధికంగా 2,64,430 మంది ఓటర్లు నమోదవ్వగా, భువనగిరిలో అత్యల్పంగా 2,22,651 మంది ఓటర్లు నమోదయ్యారు.మొత్తం ఉమ్మడి జిల్లాలో దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా పురుష ఓటర్లున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో మహిళలకంటే పురుష ఓటర్లే ఎక్కువగా ఉండడం గమనార్హం. దేవరకొండ,హుజూర్నగర్ నకిరేకల్, నల్లగొండ, కోదాడ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువగా నమోదయ్యారు. దేవరకొండ నియోజకవర్గం మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ పురుష ఓటర్లకంటే మహిళల ఓటర్లే ఎక్కువగా నమోదయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 29,75,286మంది ఓటర్లుఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 29,75,286మంది ఓటర్లు నమోదయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు జిల్లా ఎన్నికల అధికారులు తుది సవరణల అనంతరం ఓటర్ల జాబితాను ప్రచురించారు. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 3,583 పోలింగ్ స్టేషన్లు నిర్ధారించారు. మొత్తం ఓటర్లలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండడం విశేషం.

# చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు

**- మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్**

**హైదరాబాద్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంబిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు. మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడిరచిన విషయం విదితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు. ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. న్యైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు.

# సుపారీ గ్యాంగ్‌తో మమత హత్య

## కేసును ఛేదించిన పోలీసులు


**కరీంనగర్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది. తల్లితో పాటు ఉన్న నాలుగేళ్ల బాలుడు ధ్రువ కనిపించకుండా పోయాడు. స్థానికంగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నిందితులు పరారైన కారు నంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరికి చెన్నైలోని ఒక లాడ్జిలో బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సంరక్షణలోకి తీసుకున్నారు. బాలుడిని అతని నానమ్మకు అప్పగించారు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం వివాహేతర సంబంధమే హత్యకు కారణమని నిర్ధరించారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. మమత.. భర్తతో విడిపోయి సింగరేణి ఉద్యోగి భాస్కర్‌తో కలిసి ఉంటుందని గుర్తించారు. మమతకు భారీగా డబ్బు ఇస్తున్నాడని భాస్కర్ కుటుంబం తీవ్ర ఆగ్రహంతో ఉండేది. ఈ క్రమంలోనే భాస్కర్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు సుపారీ ఇచ్చి మమతను హత్య చేయించినట్లు పోలీసులు తేల్చారు. భాస్కర్ సోదరి, ఆమె స్నేహితుడు రఘు, సుపారీ కిల్లర్ కల్యాణ్, భాస్కర్ తండ్రి, అక్క సవిరీప బంధువును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.







# పిలిస్తే పలికే దేవుడు... హంసల దీవి శ్రీ వేణుగోపాలుడు



## మాఘ శుద్ధ నవమి నుండి ...
## హంసల దీవి శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు...12న రథోత్సవం

ఆంధ్ర ప్రదేశ్ లోని కృష్ణా జిల్లా హంసల దీవిలో వెలసిన శ్రీవేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా మాఘ శుద్ధ నవమి నుండి బహుళ పాడ్యమి వరకూ నిర్వహిస్తారు. అందులో భాగంగా స్వామివారి కళ్యాణోత్సవం మాఘ పూర్ణిమ ఈనెల 12న ఘనంగా నిర్వహిస్తారు.





కృష్ణానది సముద్రంలో కలిసే పవిత్ర సంగమ ప్రదేశం హంసల దీవి. దాదాపు వెయ్యేళ్ల క్రితం నిర్మించిన కృష్ణా జిల్లా కోడూరు మండలం హంసల దీవి గ్రామంలో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి నిత్య పూజలందుకుంటు, భక్తులను అనుగ్రహిస్తున్న వేణు గోపాల స్వామి దేవాలయం ప్రత్యేకతను సంతరించుకుంది. వేణుగోపాల స్వామికి నెలవై, పవిత్రమైన పుణ్య క్షేత్రంగా, పవిత్ర స్థలంగా భావించ బడుతున్న ఆలయాన్ని దగ్గరలో ఉన్న సాగరంలో కృష్ణా నది క్షేత్రంలో స్నానం ఆచరించి న అనంతరం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించు కుంటారు.

హంసల దీవికి  సంబంధించి ఓ పురాణ కథనం ప్రచారంలో ఉంది. పాపులకు సంబంధిం చిన పాపాలను ప్రక్షాళన చేస్తున్న కారణంగా గంగానది మలినమై పోయి, తన దుస్థితిని శ్రీహరికి విన్నవించు కోగా, విష్ణుమూర్తి గంగాదేవిని కాకి రూపంలో సకల పుణ్య తీర్థాలలో స్నానమాచరించ మనీ, ఏ క్షేత్రంలో తను హంసగా మారుతుందో అది మహోన్నతమైన దివ్యక్షేత్రమై అలరారుతుందని, హంసగా మారాక తిరిగి ఎప్పటిలానే పవిత్రతతో ప్రవహించమని వైకుంఠ నాథుడు చెప్పినట్లు పురాణ కథనం.

సకల పుణ్య తీరాలలో స్నానం చేస్తూ వెళు తున్న కాకి కృష్ణవేణి సాగర సంగమం చేసే ప్రదేశంలో మునిగి లేవగానే హంసగా మారి పోయింది. అందుకే ఇది హంసల దీవిగా పేరుపొందిం దని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. అద్భుత శిల్పకళకు అద్దం పడుతున్న  వేణు గోపాలస్వామి ఆలయాన్ని సముద్రపు ఆటు పోట్లు తట్టుకునే విధంగా నిర్మించారు. శ్రీవేణు గోపాల స్వామి ఆలయాన్ని దేవతలు నిర్మించారని స్థల పురాణం ఆధారం. ఒక్క రాత్రిలోనే నిర్మాణం పూర్తిచేసే సంకల్పం తో, నిర్మాణం చేపట్టి గోపురం నిర్మిస్తుండగా తెల్ల వారడం వలన దేవతలు వెళ్లి పోయా రని, అందుకే గాలిగోపురం కాలేదని చెపుతారు. తరువాత ఇక్కడ అయిదు అంతస్తుల గాలి గోపురం నిర్మించారు. పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామిచే 1977లో అది ప్రారంభించ బడింది.

శ్రీవేణుగోపాలస్వామి ఆలయం మౌర్య చక్రవర్తుల పాలనా కాలంలో నిర్మాణం పూర్తయి ఉండవచ్చని చరిత్రకారుల భావన. ఆలయ ముఖ మండప స్తంభాల మీద అనేక శాసనాలు ఉన్నాయి. ఇక్కడ మాఘ పౌర్ణమి నాడు ప్రత్యేకమైన పూజలు, మహోత్సవాలు, అన్నదా న కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ఆలయంలోని శ్రీవేణు గోపాల స్వామి పిలిస్తే పలుకు తాడని భక్తులు విశ్వసిస్తారు.

కాకర పర్తి గ్రామంలో బయటపడిన శ్రీవేణుగోపాల స్వామిని హంసల దీవికి తెచ్చి ప్రతిష్ఠించారు. అయితే ప్రపంచంలో ఎక్కడా కనిపించని విధంగా ఈ విగ్రహం నీలమేఘ ఛాయలో ఉండడం విశేషం. దేవాలయ కుడ్యాలపై అందంగా చెక్కిన రామాయణ సంబంధ  ఘట్టాలు భక్తులను ఆకట్టు కుంటాయి.
కళ్యాణోత్సవం ముందు రోజు ఉదయం స్వామి వారిని శాస్త్రోక్త పద్ధతిలో పెళ్ళి కుమారుని చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెల్ల వారి ఉదయం శ్రీ రాజ్యలక్ష్మి అమ్మ వారికి కుంకుమ పూజను, రాత్రికి స్వామి వారి కళ్యాణం నిర్వ హిస్తారు. పౌర్ణమినాడు రథోత్సవం మరునాడు చక్రస్నానం ఆదిగా సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలుగు సాహితీ పరిశోధనా పితామహుడు వేటూరి ప్రభాకర శాస్త్రి

ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి.


శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు - శ్రీమతి మహాలక్ష్మమ్మ

## ఫిబ్రవరి 7...వేటూరి ప్రభాకరశాస్త్రి జయంతి

చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది- కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు.

చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి.



వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 – ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్త ఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే.




కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్ధరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన.

ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చు కొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు.

16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు.

తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు.

ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు.

శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం,

బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు,

ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణి మంజరి,

అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం.

తమిళ, కన్నడ భాషలతో బాగా

పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930) లో 'బాలభాష' అనే పేరుతో ప్రచురించారు.

ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసన పరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఘనంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం



**చింతపల్లి, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సాయి కృష్ణ గోకులం లో శ్రీ లలితా సహస్రనామ శతకోటి పారాయణ మహా యజ్ఞ కార్యక్రమాన్ని గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. బెంగళూరులోని శ్రీ సామ్రాజ్య లక్ష్మీ మహా సంస్థాన పీఠాధిపతులు సిద్ధ యోగి శ్రీ కృపానిధి గురు మహారాజ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం ఈ మహా యజ్ఞాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ యజ్ఞం 2026 ఫిబ్రవరి 5 వరకు కొనసాగుతూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గోకులంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు లలితా సహస్రనామ పారాయణ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 ( నినాదం న్యూస్) :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అన్నారు. గురు వారం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్, శ్యామల దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి వెంకటేషులుతో కలిసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. విద్యా ర్థులు మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి కోఆర్డినేటర్ వడ్డానం శ్రీనివాస్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ సుఖేష్, దూరవిద్య కోఆర్డినేటర్ శాస్త్రి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు లారీ బోల్తా...సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్...



**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** కోదాడ విజయవాడ జాతీయ రహదారిపై గురువారం పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి విజయవాడ వెళుతున్న సిమెంట్ లారీ నల్లబండగూడెం రామాపురం క్రాస్ రోడ్ వద్ద అదుపుతప్పడంతో లారీ బోల్తా కొట్టింది. దీంతో సిమెంట్ బస్తాలు చెల్లాచెదరగా పడ్డాయి. చాలాసేపు వరకు ట్రాఫిక్ కు తీవ్రతం ఏర్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.అనంతరం లారీ వివరాలను సేకరించారు.

## చిరుతల రామాయణం మాస్టారు ఆకస్మిక మృతి

### సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** గత పాతికేళ్ల క్రితం చిరుతల రామాయణం అంటే గ్రామీణ ప్రాంతాలలో ఎంతో క్రేజీ ఉండేది. అలాంటి చిరుతల రామాయణం గ్రామీణ ప్రజలకు అలవోకగా నేర్పి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీపాద చంద్రయ్య చిరుతల రామాయణం గురువు గుండెపోటుతో రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలియగానే చిరుతల రామాయణం నేర్చుకున్న అతనికి శిష్యులు అతని అభిమానులు ఆయన అంత్యక్రియలో పాల్గొనడం కాక ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. చంద్రయ్య చిరుతల రామాయణాన్ని కళ్ళకు కట్టినట్టుగా నాటి రామాయణాన్ని ప్రజలకు ప్రదర్శించి భక్తి పారవశ్యంలో మునిగి పోయేలా చేసేవారు అనడంలో అతిశయోక్తి లేదు. ఆయన పౌరాణిక నాటక కళారంగాన్ని అతని వారసత్వంగా పెద్ద కుమారుడైన రమేష్ కలలను నేర్చుకున్నాడు. అంతేగాక డోలక్ వాయించడంలో ఎంతో నేర్పరి. ఆయన అనేకచోట్ల భజన పోటీలకు వెళ్లి తన డెవలప్ విన్యాసాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో బహుమతులు అందుకున్నారు. రమేష్ తండ్రి చంద్రయ్య మృతి చెందడన్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మేకల తిరుపతి, బిజెపి సీనియర్ నాయకుడు మోతి తిరుపతి, సీనియర్ జర్నలిస్టు మండల యాదగిరి, ఆ గ్రామం మాజీ సర్పంచ్ లు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ కళాకారులు, జర్నలిస్టులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 8న నిరసన - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను , తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు నర్సంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించారని విమర్శించారు. కనీసం గతంలో కేటాయించిన విధంగానైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కోతలు విధించి ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్ లో కోత విధించారని పంటల ధరల నియంత్రణకు బడ్జెట్ కేటాయింపులే లేవని ఈ బడ్జెట్ పేదలపై భారాలు- కార్పోరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉందన్నారు. ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా తీరని అన్యాయానికి వివక్షతకు గురి చేశారన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఒరిగింది శూన్యమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ తరగతులు వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలన్నారు. ఈ క్రమంలో ఈనెల



8న కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# బైక్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ...

### యువకుడికి తీవ్ర గాయాలు - కాటారం మెయిన్‌రోడ్డుపై ఘటన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఇసుక లారీ బైక్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. బైక్‌పై వెళ్తున్న వ్యక్తి కాళ్ల పై నుంచి లారీ వెళ్లడంతో రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. కాటారం ఎస్ఐ అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం....కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్ స్టేషన్ పల్లె గ్రామానికి చెందిన తోట రవి అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం గారేపల్లి అంబేద్కర్ కూడలి నుంచి తన బైక్ పై ఇంటికి వెళ్తున్న క్రమంలో కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తోట రవి రెండు కాళ్లు టైర్ల కింద పడి నుజ్జు నుజ్జు అయ్యాయని ఆయన తెలిపారు. తీవ్రగాయాలై రక్త స్రావమవుతున్న రవిని స్థానికులు ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

**అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన...**

ప్రధాన రహదారిలో తరచూ ఇసుక లారీలతో ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదంటూ అఖిలపక్షం నాయకులు ఆందోళనకు దిగారు. ప్రజా సంఘాలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గాయపడ్డ రవి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావంగా ఆందోళనలో పాల్గొని ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వందల సంఖ్యలో ఇసుకలారీలు నిబంధనలకు విరుద్ధంగా వెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ఎంతో మంది అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లారీల నియంత్రణపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో చేపట్టడంతో మహాదేవపూర్, మంథని, భూపాలపల్లి వైపుల్లో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కాటారం ఎస్ఐ అభినవ్ సంఘటనా స్థలాన్ని చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి బాధితుడికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చినా ఆందోళన విరమించలేదు. టీఎస్ఎమ్ఎడిసి శాఖ జిల్లా అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన మరింత ఉధృతం కాకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న టీఎస్ఎంఎడీసీ అధికారులు హుటాహుటీన అక్కడకు చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. బాధితుడికి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో అఖిలపక్షం నేతలు ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, చీమల వంశీ, ఊర వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ బొడ్డుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కోరిన కోర్కెలు తీర్చే అంతర్వేది నారసింహుడు

శ్రీ నరసింహస్వామి లక్ష్మీ సమేతుడై కొలువు దీరిన తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమి నుండి మాఘ బహుళ పాడ్యమి వరకు నవాహ్నికంగా స్వామి వారిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా మాఘశుద్ధ దశమి నాడు స్వామి వారికి కల్యాణోత్సవం వైభవంగా జరిపిస్తారు. తూర్పు గోదావరి జిల్లాలో మూడు పాయలుగా చీలిన గోదావరి నది పాయ వశిష్ఠ గోదావరి అంతర్వేది లో వద్ద బంగాళా ఖాతంలో సంగమిస్తుంది. అంతర్వేది త్రికోణా కారపు (లంక) దీవిలో వుంది. ఇక్కడ ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి పుణ్య తీర్థం భక్తుల కోర్కెలు తీర్చే పుణ్య క్షేత్రం...వశిష్టా నది సముద్రంలో కలిసే ప్రాంతం నుండి మొదలయ్యే అంతర్వేది సముద్రతీరం దాదాపు నాలుగు కిలో మీటర్ల మేర ఉంటుంది. లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం పరిసర ప్రాంతము లలో, అంతర్వేది గ్రామంలో, సముద్రతీరానికి వెళ్ళు రహదారిలో క్షేత్ర పాలకుడు నీలకంఠేశ్వర స్వామి, విఘ్నే శ్వర స్వామి, అభయాంజనేయ స్వామి, షిర్డీసాయి ఆలయాలు, గ్రామ దేవతల ఆలయాలు ఉన్నాయి.. గోదావరీ నదికి ఒక వేపు ఉన్న "సఖినేటి పల్లి" మండలానికి చెందిన "అంతర్వేది" తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. అటు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కు సమీపంలో వుంది. గోదావరి దాటి అంతర్వేది చేరుకోవచ్చు. సముద్ర తీరాన ఉన్న ఈ ఆలయం ఎంతో విశిష్టతను సంతరించు కుంది. ఇది దక్షిణ కాశిగా పేరు పొందింది. సూతమహాముని అంతర్వేదిని గురించి శౌనకాది మహర్షులకు చెప్పినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఒకసారి బ్రహ్మ రుద్ర యాగం చేయాలని సంకల్పించి యాగానికి వేదికగా ఈ ప్రదేశాన్ని ఎన్నుకుని శివలింగాన్ని ప్రతిష్ఠిం చాడు. అందుకే ఈ ప్రదేశానికి అంతర్వేది అనే పేరు వచ్చింది అని చెబుతారు. వశిష్టమహర్షి ఇక్కడ యాగం చేసిన కారణంగా ఇది అంతర్వేదిగా ప్రసిద్ధి చెందింది. హిరణ్యాక్షుని కుమారుడైన రక్తావలోచనుడు అనే రాక్షసుడు ఈ వశిష్ట గోదావరి ఒడ్డున అనేక సంవత్సరాలు తపస్సు చేసి శివుని అనుగ్రహంతో వరం పొందుతాడు. ఆ వరం ప్రకారం రక్తావలోచనుని శరీరం నుండి కింద పడిన రక్తపు బిందువుల నుండి మరికొంతమంది అతి బలవంతులైన రక్తావలోచ నులు ఉద్భవిస్తారు. ఆవరగర్వంతో యజ్ఞయాగాలు చేసే వారిని, గోవుల ను హింసించేవాడు. ఒక సారి విశ్వామిత్రుడికి, వశిష్ఠుడికి జరిగిన సమరంలో రక్తావలో చనుడు విశ్వామిత్రుని ఆజ్ఞపై వచ్చి భీభత్సం సృష్టించి, వశిష్ఠుడి నూరు గురు పుత్రులను సంహరించాడు. వశిష్ఠ మహర్షి శ్రీమహావిష్ణువుని ప్రార్థించగా విష్ణుమూర్తి లక్ష్మీ సమేతుడై నరహరి అవతారంతో రక్తావలోచనుడుని సంహరించ డానికి వస్తాడు. నరహరి ప్రయోగించిన సుదర్శన చక్రంతో రక్తావ లోచనుడి శరీరం నుండి రక్తం పడిన ఇసుక రేణువుల నుండి వేలాది మంది రాక్షసులు జన్మిస్తారు. నరసింహుడు ఈ విషయం గ్రహించి తన మాయాశక్తిని ఉపయోగించి రక్తావలోచనుని శరీరం నుండి పారిన రక్తం నేలపై పడకుండా చేస్తాడు. అది రక్తకుల్య అనే నదిలోకి ప్రవహించేటట్లు చేసి రక్తావ లోచనుడిపై సుదర్శన చక్రాన్ని ప్రయోగించి సంహరిస్తాడు. ఈ రాక్షస సంహారం తర్వాత వశిష్ఠుని కోరికపై నరహరి ఇక్కడ లక్ష్మీనృసింహస్వామిగా వెలిశాడని ప్రతీతి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతా సమేతుడే లక్ష్మణ, హనుమంతు లతో కూడి వశిష్టాశ్రమాన్ని, లక్ష్మీ నరసింహమూర్తిని దర్శించి, సేవించి నట్లు ఇక్కడే కొన్ని రోజులు నివసిం చినట్లు శిలా శాసనాలవల్ల తెలు స్తోంది. ద్వాపర యుగంలో అర్జును డు తీర్థయాత్రలు చేస్తూ 'అంతర్వే ది' దర్శించినట్లు చేమకూర వెంకటకవి తన 'విజయయ విలాసము'లో, శ్రీనాథ కవిసార్వ భౌముడు 'హరి విలాసం'లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ ఆలయం 300 ఏళ్ళకు పూర్వం నిర్మించినట్లు తెలుస్తోంది. పల్లవుల చే నిర్మితమైన తొలి ఆలయం శిథిలమైపోగా మళ్ళీ ఈ ఆలయా న్ని నిర్మించారని తెలుస్తోంది. ఈ ఆలయం మొగల్తూరు రాజ వంశీకుల ఆధీనంలో ఉండేది. నేడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో నడుస్తోంది. మాఘ శుద్ధ దశమి నాడు లక్ష్మీ సమేతుడైన నృసింహస్వామి దివ్య కల్యాణ మహోత్సవం జరిగిన తర్వాత రోజైన ఏకాదశి నాడు లక్ష్మీ సమేత నృసింహస్వామి నవ వధూవరులై అంగరంగ వైభవంగా రథయాత్ర చేస్తారు. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుని శరాఘా తానికి కుప్పకూలిన భీష్మ పితామ హుడు ఉత్తరాయణ పుణ్యకాలం కోసం అంపశయ్య మీద ఎదురు చూశాడు. (రథ) సప్తమి, (భీష్మ) అష్టమి, (మధ్వ ) నవమి, (బ్రహ్మా త్మక) దశమి, (భీష్మ) ఏకాదశి రోజుల్లో రోజుకొక్కటి చొప్పున పంచప్రాణాలు వదిలాడని పురాణగాథ. అందుకే ఈ ఏకాదశిని భీష్మ ఏకాదశి అని, అంతర్వేది తీర్థ ఏకాదశి అని అంటారు. ఈ ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తారు. ఆలయానికి దూరంగా వశిష్టానదికి దగ్గరగా విశాలమైన స్థలంలో కళ్యాణ మండపం నిర్మించారు. వేలమంది స్వామివారి కళ్యాణం తిలకించే ఏర్పాటు చేసారు. కళ్యాణం అనంతరం ఏకాదశి రోజున రథోత్సవం నిర్వహిస్తారు.

# సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తత అవసరం

నిత్యం మనం వాడే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, చార్జింగ్ కేబుల్ డివైజ్ ఏదైనా సరే వానిని ఏమార్చి కొల్లగొట్టేందుకు సైబర్ నేరగాళ్లు ప్రతిచోటా మాటు వేసి ఉంటున్నారు. వీరు చేసే మోసాల గురించి అవగాహన కలిగి ఉండటం, తగిన జాగ్రత్తలు తీసుకోవటం ద్వారానే వారికి అడ్డుకట్ట వేయగలమని సంబంధిత శాఖ అధికారులు, ఆయా బ్యాంక్ అధికారులు అంటున్నారు.నేటి ఆధునిక కాలం లో ఆన్‌లైన్ షాపింగ్, ఆన్లైన్ డబ్బు చెల్లింపులు అతి సర్వ సాధారణం.అయినాయి.జేబులో డబ్బులు అవసరం లేకుండానే మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే ఏ విధమైన చెల్లింపులైనా చేసే అవకాశం ఉంది. అతి తెలివిగా కేటుగాళ్లు(హ్యాకర్లు) మనం మన మొబైల్ వాడకంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా డబ్బులు కొల్లగొట్టేస్తారు. మనం చేసే ఏ చిన్న పొరపాటైనా సైబర్ నేరగాళ్ళకు వరంగా మారుతుంది. కాబట్టిచాలా చాలా అప్రమత్తం, జాగ్రత్తగా ఉండాలి.పాస్‌వర్డ్‌లు సరిగ్గా పెట్టుకోకపోయినా, వారి మాయమాటలకు పడిపోయినా ఖాతాల్లో ఉన్నదంతా ఊడ్చిపెట్టుకుపోతుందని హెచ్చరిస్తున్నారు.ప్రతీ రోజు ఏదో ఒక చోట సైబర్ క్రైమ్ జరుగుతూ వుంది. మన అలసత్వం, అమయాకత్వాన్నే ఆసరాగా చేసుకొని కూర్చున్నచోటి నుంచే కోట్ల రూపాయలు కొల్లగొడుగున్నారు సైబర్ నేరగాళ్లు. వీరి బారి నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు సూచిస్తూ ఆర్బీఐ కొన్నిందోచనలు చేసింది. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నప్పుడు సెక్యూర్ పేమెంట్ గేట్‌వేస్‌ను ఎంచుకోవాలి. లేదంటే మన సమాచారం మూడో వ్యక్తికి చేరే ప్రమాదం ఉన్నట్టే. మీ పాస్‌వర్డ్‌లు, పిన్ నంబర్లు, క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు, సీవీవీ నంబర్లు భద్రంగా ఉంచుకోవాలి. మీ బ్యాంకు ఖాతాల వివరాలు..క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు సహా ఇతర వివరాలు ఎప్పుడూ మీ ల్యాప్‌టాప్స్, డెస్క్‌టాప్స్, వెబ్‌సైట్స్‌లో సేవ్ చేసి పెట్టుకోవద్దు.మీకు తెలియని వ్యక్తులు, సంస్థల నుంచి వచ్చే ఈ మెయిల్స్‌లోని అటాచ్‌మెంట్లు, ఫైళ్లపై ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దు. వాటితో మీ కంప్యూటర్‌లోకి ఫిషింగ్ లింక్‌లు వచ్చే ప్రమాదం ఉంది. కొత్తవారితో మీ చెక్‌బుక్ కాపీలు, కేవైసీ డాక్యుమెంట్లు షేర్ చేయవద్దు.

**డివైజ్ లేదా కంప్యూటర్ సెక్యూరిటీ ఇలా..**

తరచూ మీ పాస్‌వర్డ్‌లు మారుస్తూ ఉండాలి.మీ డివైజ్‌ల్లో మంచి యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవడంతోపాటు తరచూ డివైజ్‌లను అప్‌డేట్ చేసుకోవాలి.మీ కంప్యూటర్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్లకు తప్పక పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. మనకు తెలియని సోర్స్‌ల నుంచి యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దు.

**మోసపోతే వెంటనే ఫిర్యాదు చేయాలి..**

మనం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్టు గుర్తించిన వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలి.అదేవిధంగా 24 గంటలపాటు పనిచేసే సైబర్‌క్రైం హెల్ప్‌లైన్ నంబర్ 155260కు ఫిర్యాదు చేయవచ్చు. మన తెలుగు రాష్ట్రాలతో సహా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ హెల్ప్‌లైన్ సేవలు ఉంటాయి. మనం కాల్ చేసిన వెంటనే పోలీసులు మన బ్యాంక్ ఖాతాను స్తంభింపజేస్తారు. దీనివల్ల మరింత సొమ్ము మనఖాతా నుంచి పోకుండా కాపాడుకోవచ్చు.

తర్వాత కేసు దర్యాప్తు ఉంటుంది.

ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేస్తున్నప్పుడు ఎల్లప్పుడు వర్చువల్ కీబోర్డు (కంప్యూటర్ స్క్రీన్‌పైన కీబోర్డు కనిపిస్తుంది)ను వాడాలి. సాధారణ కీబోర్డుపై మనం ఏయే నంబర్లు నొక్కామన్నది ఇతరులు తెలుసుకునే అవకాశం ఉంటుంది.. మీరు ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేసిన వెంటనే లాగ్‌అవుట్ కావాలి. తరచూ మీ పాస్‌వర్డ్‌ను మారుస్తూ ఉండాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు..మీ ఈమెయిల్‌కు ఒకే పాస్‌వర్డ్‌ను ఎట్టి పరిస్థితుల్లో పెట్టకోవద్దు. సైబర్ కేఫ్‌లు, ఇతర పబ్లిక్ కంప్యూటర్లలో ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేయకపోవడం ఉత్తమం.

పాస్‌వర్డ్ పక్కాగా ఉండేలా చూసుకోవాలి.. మీ పాస్‌వర్డ్ మీ ఆన్‌లైన్ బ్యాంకు ఖాతాలకు, సోషల్ మీడియా ఖాతాలకు తాళం వంటిది. ఇది పక్కాగా ఉండేలా చూసుకోవాలి. అవకాశం ఉన్న ప్రతి చోటా టూ ఫ్యాక్టర్(రెండంచెల సెక్యూరిటీ) ఆథంటికేషన్ పెట్టుకోవాలి.

**ఫోన్ హ్యాకింగ్ మార్గాలివే.. జాగ్రత్త.. ఫేక్ యాప్స్**

సైబర్ క్రిమినల్స్, హ్యాకర్లు స్పైవేర్‌ను టార్గెట్ చేసిన ఫోన్లలో ప్రవేశపెట్టేందుకు చాలా ఈజీ మార్గం ఫేక్ యాప్స్. మామూలుగా స్మార్ట్‌ఫోన్ల యూజర్లకు అవసరమైన యాప్స్‌ను పోలినట్టుగానే ఉండే నకిలీ యాప్స్ ప్లే స్టోర్‌లో పెడతారు. వాటిలో వాస్తవానికి అసలైన యాప్ ఉండదు. మనం తెలియక ఆ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేశామంటే ఆటోమేటిక్‌గా ఫోన్ హ్యాక్ అయిపోతుంది. సోషల్ మీడియాలో, కొన్ని రకాల వెబ్‌సైట్లలో, పోర్న్ సైట్లలో కూడా ఈ ఫేక్ యాప్స్‌కు సంబంధించిన లింక్ ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. పొరబాటున కూడా వాటిని క్లిక్ చేయకూడదు. అలాగే కొత్త యాప్స్ డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవడం మంచిది.

**వాట్సాప్, ఈ-మెయిల్, ఎస్ఎంఎస్..**

వాట్సాప్, ఈ-మెయిల్స్, ఎస్ఎంఎస్ ద్వారా కూడా హ్యాకర్లు స్పైవేర్ లింకులు పంపుతారు. లోన్లు ఇస్తామని, జాబ్ ఆఫర్ అని, సర్‌ప్రైజ్ గిఫ్ట్ అని, లక్కీ డిప్ అని, ఫోన్‌కు కొత్త ఫీచర్స్ అని ఇలా రకరకాల ఫేక్ లింక్స్ క్రియేట్ చేసి వాట్సాప్, ఈమెయిల్, లేదా ఎస్ఎంఎస్ ద్వారా పంపి, మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ముప్పు ఉంటుంది. పొరబాటున ఆ లింక్‌ను క్లిక్ చేస్తే ఫోన్‌లో హ్యాకర్ పంపిన వైరస్ ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో అది మన డేటాను మొత్తం హ్యాకర్‌కు పంపేస్తుంది. ఫోన్ ఆ హ్యాకర్ కంట్రోల్‌లోకి వెళ్లిపోతుంది. అందుకే అనవసరంగా పనికిరాని లింక్‌లు ఓపెన్ చేయకుండా ఉంటే బెటర్.

**సిమ్ కార్డ్ స్వాప్...** మన పర్సనల్ డేటా పొరబాటున హ్యాకర్లకు దొరికితే హ్యాకర్లు సిమ్ కార్డు స్వాప్ టెక్నిక్ వాడుతారు. ఆ డేటా సాయంతో హ్యాకర్లు టెలికాం ఆపరేటర్‌కు కాల్ చేసి సిమ్ రిప్లేస్‌మెంట్ కోసం డిమాండ్ చేస్తారు. ఒకవేళ సిమ్ ఇష్యూ అయితే మన ఫోన్‌లో ఉన్న పాత సిమ్ డీయాక్టివేట్ అవుతుంది. దీంతో ఇక హ్యాకర్‌కు మన ఫోన్ నంబర్ ఫుల్ యాక్సెస్ వచ్చేస్తుంది. దీంతో మన బ్యాంక్ లావాదేవీలు, ఓటీపీలు అన్నీ ఆ ఫోన్‌కే వెళ్తాయి. అయితే ప్రస్తుతం సిమ్ తీసుకోవాలంటే ఆధార్ లింక్, బయో మెట్రిక్ తప్పనిసరి కావడంతో ఈ ప్రమాదం కొంత వరకు తగ్గుతుంది. కానీ సిమ్ క్లోనింగ్ అనే మరో ప్రక్రియ ద్వారా మన సిమ్ యాక్టివ్‌లో ఉండగానే, మన నంబర్‌తోనే ఇంకో సిమ్ క్రియేట్ చేసే టెక్నాలజీ కూడా వచ్చింది. ఇది ఇంకా ప్రమాదకరం .అందుకే ఆధార్ నంబర్ లాంటి మన పర్సనల్ డేటాను లీక్ కాకుండా చూసుకోవాలి.

**బ్లూటూత్ హ్యాకింగ్...** బ్లూటూత్ సహాయంతో కూడా హ్యాకర్లు ఒక నిర్ణీత దూరంలో ఉన్న ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను హ్యాక్ చేసే చాన్స్ ఉంది. ఇందు కోసం హ్యాకర్లు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు. ఈ హ్యాకింగ్ ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లో జరుగుతుంది. పబ్లిక్ వై-ఫైని వాడే వాళ్లు హ్యాకర్లకు ఈజీ టార్గెట్ అవుతారు. అందుకే పబ్లిక్ వైఫైని వాడకపోవడం మంచిది. అలాగే మీ వైఫైని ఓపెన్‌గా వదిలేయకుండా ఉండాలి. కచ్చితంగా స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. సైబర్ నేరాల గురించి సరైన అవగాహన పెంచుకుని ఎవరికి వారు రక్షించు కోవాల్సిన ఆవశ్యకత ఉంది.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా..**
**సామాజిక విశ్లేషకులు.. 9848445134.**

## అంతర్జాతీయ హస్తకళల ప్రదర్శన వేదిక - సూరజ్‌కుండ్ మేళా

1987లో ఘనంగా ప్రారంభమైన భారత హస్తకళల ప్రదర్శన మేళా నేడు 2025లో ఫిబ్రవరి 07 నుంచి 23 వరకు ఒక పక్షం పాటు పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. హర్యానా రాష్ట్రంలోకి ఫరీదాబాదు సమీపాల సూరజ్‌కుండ్ ప్రాంతంలో ప్రతి ఏట ఫిబ్రవరిలో నిర్వహించే పక్షకాలపు అంతర్జాతీయ స్థాయి క్రాఫ్ట్ మేళాలో వైవిధ్యభరిత భారతీయ ప్రజలతో పాటు 45 – 50 దేశాల హస్తకళలు, కళాకారులు, అధికారులు పాల్గొనడంతో పాటు 15 రోజుల పాటు మిలియన్ల కొద్ది ప్రజలు పాల్గొని తమ నైపుణ్యాలకు తగు గుర్తింపును, కళారూపాల అమ్మకాలు జరుగుతాయి. ఈ మేళాలో హస్తకళల వస్తు ప్రదర్శనలతో పాటుగా వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన కళాకారులుతో కలిసి అంతర్జాతీయ కళాకారులు కూడా తమ తమ సాంప్రదాయ సాంస్కృతిక కళలను భారీ వేదికల మీదుగా ప్రదర్శించడం, వివిధ రకాల వంటలను పరిచయం చేయడం, వినోద కార్యక్రమాలు, సాహస క్రీడలు, నవ్య వాహన అనుభవాలు చూపరులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున పలు కార్యక్రమాలు కొనసాగుతాయి.

**భారతీయ హస్త కళారూపాల ప్రదర్శన – విక్రయాలు:** నేటి ఆధునిక డిజిటన్ యుగంలో చవకగా వస్త్రాలను యంత్రాల సహాయంతో తయారు చేస్తూ మార్కెట్లోకి విసురుతున్న వేళ సాంప్రదాయ హస్తకళాకారులు తయారు చేస్తున్న వస్తువులకు గిరాకీ తగ్గడంతో భారతీయ హస్తకళాకారుల కుటుంబాలు ఆకలి కేకలతో అలవటిస్తున్నాయి. దీనికి ఒక విరుగుడు ప్రయత్నంగా గ్రామీణ సంప్రదాయ కళారూపాలు,

హస్తకళల అందమైన వస్తువులను బయటి ప్రపంచానికి పరిచయం చేయడం, విక్రయాలు జరగడంతో మధ్యవర్తులు లేకుండా నేరుగా హస్తకళాకారులకు ఆర్థిక లబ్ధి జరిగే విధంగా సూరజ్‌కుండ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. దాదాపు 50 ఎకరాల సువిశాల ప్రాంగణంలో వెయ్యికి పైగా దుకాణాలు లేదా స్టాల్స్‌తో ఏర్పాటు చేస్తున్న సూరజ్‌కుండ్ హస్తకళల మేళాలో వస్త్రాలు, పేయింటింగ్స్, కర్ర వస్తువులు, మట్టి పాత్రలు లేదా కళారూపాలు, శిల్ప కళారూపాలు, వెదురుతో చేసిన వస్తువులు లాంటి మరెన్నో వస్తువుల ప్రదర్శనలకు వేదిక కానుంది ఈ సూరజ్‌కుండ్ మేళా.

# పనామా కెనాల్‌పై నెగ్గిన ట్రంప్ పంతం

## పనామా, అమెరికాల మధ్య కుదిరిన ఒప్పందం

**వాషింగ్టన్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్):** పనామా కెనాల్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొంతమేరకు పంతం నెగ్గించుకొన్నారు. తమ యుద్ధ నౌకలు ఈ కెనాల్ నుంచి ప్రయాణించినప్పుడు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఆ దేశం అంగీకరించిందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సె వెల్లడిరచారు. ఈ మేరకు అమెరికా రక్షణ మంత్రి హెగ్సే, పనామా పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఫ్రాంక్ అలెక్స్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. తాజాగా కుదిరిన ఒప్పందం ప్రకారం అమెరికా ప్రభుత్వ నౌకలకు దీని నుంచి భారీ మొత్తంలో నగదు మిగులుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో అక్రమ వలసదారులపై ఆ దేశం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోందని మెచ్చుకొన్నారు. ఈ ఒప్పందం విషయాన్ని అమెరికా విదేశాంగశాఖ కూడా ధ్రువీకరించింది. 'అమెరికా ప్రభుత్వ నౌకలు ఇప్పుడు పనామా కెనాల్ నుంచి ఎటువంటి ఛార్జీలు లేకుండా ప్రయాణించవచ్చు' అని ఎక్స్‌లో చేసిన



పోస్టులో పేర్కొంది. వాస్తవానికి కొన్నాళ్ల క్రితమే పనామా అమెరికాకు కొన్ని రాయితీలు ఇవ్వాలని నిర్ణయించుకొంది. ఈవిషయాన్ని ఆదివారమే విదేశాంగ మంత్రి రూబియో సూచాయగా వెల్లడిరచారు. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నాటినుంచి ట్రంప్ పనామా కాల్వను తిరిగి స్వాధీనం చేసుకొంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందుకోసం సైనిక శక్తిని కూడా వాడే అవకాశం ఉందని ఆయన సంకేతాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా ఆ చిన్న దేశంలో ఆందోళన మొదల్కెంది. అమెరికాకు చెందిన 40 శాతం కంట్కెనర్లు పనామా నుంచి ప్రయాణిస్తాయి. ఇక్కడ చ్కెనాకు చెందిన సంస్థలు ఇక్కడి ఓడరేవుల్లోనే పెట్టుబడి పెట్టడాన్ని ట్రంప్‌తో సహా ఆయన విదేశాంగ మంత్రి రూబియో కూడా తప్పుపట్టారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక తాము చ్కెనాకు చెందిన బీఆర్‌ఐ ప్రాజెక్టులోని కాంట్రాక్టులు పునరుద్ధరించుకోమని పనామా అధ్యక్షుడు జాస్ రౌల్ మోలినో హావిరీ ఇచ్చారు. ట్రంప్ ఇప్పటికీ అసంతృప్తిగా ఉన్నా.. ఆ దేశం కొన్నింటికి అంగీకరించడంతో కొంత మెత్తబడ్డారు. నౌకాయాన భారం తగ్గిస్తూ.. అట్లాంటిక్‌-పసిఫిక్ సముద్రాలను కలుపుతూ అమెరికా భారీ వ్యయప్రయాసలతో పనామా కాల్వను 1914లో నిర్మించింది. దీనిని తొలుత అమెరికానే నిర్వహించింది. కానీ, పనామా దేశంలో దీనిపై తీవ్ర అసంతృప్తితో ఘర్షణలు చెలరేగడంతో.. 1977లో నాటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఈ కాల్వను ఆ దేశానికి అప్పజెబుతూ ఒప్పందం చేసుకొన్నారు. ఈ కాల్వ తటస్థంగా ఉండి తీరాలని అమెరికా షరతు విధించింది. ఇక్కడ ఎటువంటి ముప్పు వచ్చినా అమెరికాకు దానిని రక్షించుకొనే హక్కు ఉంటుందని పేర్కొంది. ఆ తర్వాత పనామా ప్రభుత్వం కూడా ఈ కాల్వ అభివృద్ధికి భారీ మొత్తంలోనే ఖర్చు చేసింది.

# పెళ్లి వేడుకకు వేదికగా రాష్ట్రపతి భవన్

**న్యూఢల్లీ,ఫిబ్రవరి6(నినాదం న్యూస్):** ఎప్పుడూ లేనివిధంగా..తొలిసారిగా రాష్ట్రపతి భవన్ పెళ్లి వేదిక కాబోతోంది. ఈ పెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో జరుగబోతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. అందుకు ఈనెల 12న ముహూర్తం కుదిరింది. ద్రౌపది ముర్ము ప్రత్యేకంగా ఈ అవకాశం ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. పూనమ్ గుప్తాకు జమ్ముకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేస్తున్న అవ్నీష్ కుమార్‌తో వివాహం ఖరారైంది. ఫిబ్రవరి 12న వీరి వివాహం జరగనుంది. పెళ్లి ఆహ్వానం అందించే సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం ఢల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో వివాహం చేసుకోవాలని సూచించారట. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ వివాహాన్ని రాష్ట్రపతి భవన్‌లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్‌లో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ అరుద్కెన అవకాశాన్ని పూనమ్ గుప్తా, అవ్నీష్ కుమార్, వారి కుటుంబ సభ్యులు



సంతోషంగా అంగీకరించారు. దీనితో దేశ చరిత్రలో మొదటి సారి రాష్ట్రపతి భవన్‌లో మోగనున్న పెళ్లి భాజా మోగనుంది.పూనమ్ గుప్తా ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ భద్రత విభాగంలో పీఎస్‌ఓ హోదాలో పని చేస్తున్నారు. తన విధుల్లో అత్యంత క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తున్న పూనమ్ గుప్తాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలుమార్లు ప్రశంసించారు. గణతంత్ర దినోత్సవంలో సీఆర్పీఎఫ్ మహిళా దళానికి సారథ్యం వహించిన పూనమ్ గుప్తా రాష్ట్రపతి దృష్టిలో మరింత మంచి స్థానం సంపాదించారు. పూనమ్ గుప్తా విద్య, కెరీర్ ప్రయాణం చూస్తే.. ఆమె చిన్నతనం నుంచే ధ్కెర్యవంతురాలు. నవోదయ విద్యాలయంలో చదివిన పూనమ్ గుప్తా గణితంలో గ్రాడ్యుయేషన్, ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. గ్వాలియర్‌లోని శివాజీ విశ్వవిద్యాలయంలో బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్‌సీ సీఏపీఎఫ్ పరీక్షల్లో 81వ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ కమాండెంట్‌గా చేరారు. మొత్తానికి రాష్ట్రపతి భవన్‌లో పెళ్లి చేసుకునే అరుద్కెన అవకాశం ఇప్పటి వరకు ఎవరికి కలగలేదు. ఇది పూనమ్ గుప్తా సేవల పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్న కృతజ్ఞతను స్పష్టంగా చూపిస్తోంది. ఈ వివాహం రాష్ట్రపతి భవన్‌కు మరింత ప్రత్యేకతను తీసుకరానుంది.

# యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

**న్యూఢల్లీ,ఫిబ్రవరి6(నినాదం న్యూస్):** యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్శిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్శిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతుల్కెన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

## ప్రభుత్వ స్థలాలు కబ్జా

### స్థానికుల ఫిర్యాదుతో అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్):** నగరంలో భూములకు బాగా డిమాండ్ ఉండటంతో ఖాళీ స్థలం కనిపిస్తే చాలా కబ్జాదారులు అక్కడ వాలిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే సుమారు రూ. 300 కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రభుత్వ సూచిక బోర్డు ఉన్నా దానిని తొలగించి ఆ స్థలంలో షెడ్లు, టెంట్లు వేసి ప్రైవేట్ సైన్యాన్ని కాపలాపెట్టారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 తట్టిఖానాలో జలమండలి కార్యాలయం పక్కనే ప్రభుత్వానికి చెందిన మూడెకరాల స్థలం ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా రెవెన్యూ సిబ్బంది అడ్డుకుంది. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కొన్నిరోజులు స్తబ్దుగా ఉన్న కబ్జాదారులు మళ్లీ స్థలంలో షెడ్లు, రెండు టెంట్లు వేసి ప్రైవేటు సైన్యాన్ని కాపలాగా పెట్టారు. ప్రభుత్వ సూచిక బోర్డులను తొలగించారు. సమాచారం అందుకున్న షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి సిబ్బందితో వెళ్లి షెడ్లను, టెంట్లను తొలగించి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు.

## వేసవిలో 24 గంటల సరఫరాకు అధికారులు చర్యలు

### తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్):** వేసవి సీజన్‌లో ప్రజలకు 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు ముందుస్తుగా పకడ్బందీ, ప్రణాళికాబద్ధంగా చర్యలకు సన్నద్ధమవుతున్నామని తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్ అన్నారు. ఒక్క క్షణం పాటు విద్యుత్ పంపిణీ లోపాలు, అంతరాయం లేకుండా వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర సీజన్ల కంటే వేసవిలో ఒక్కసారిగా వాతావరణం మార్పు, ఎండల తీవ్రత పెరగడం, సుమారు 30 శాతం కరెంట్ అధికంగా ప్రజలు వినియోగిస్తారన్నారు. ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఇతరత్రా వాడకం తీవ్రత పెరుగుతోందన్నారు. వేసవి సీజన్‌లో కరెంట్ పంపిణీకి సంబంధించి ఎలాంటి డోకా ఉండదని తెలిపారు. ఈ దిశగా కరెంట్ డిమాండుకు తగ్గట్టుగా విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచేందుకు తన పరిధిలో చర్యలు చేపట్టామన్నారు. తుక్కుగూడ సెక్షన్లలో కరెంట్ తాకిడి తీవ్రతను తట్టుకునేందుకు అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయా చోట్ల బిగిస్తున్నామని ఆయన వెల్లడిరచారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు లభించిందని పేర్కొన్నారు. ప్రాంతాలను గుర్తించామని, త్వరలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవికాలం ముగిసే వరకూ 24 గంటల పాటు తమ సిబ్బంది విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సమస్యాత్మక బస్తీలు, కాలనీల్లో కరెంట్ సమస్యల గురించి ఫిర్యాదులు రాగానే సిబ్బంది అక్కడకు వెళ్లి మరమ్మతుల ద్వారా కరెంట్ సరఫరాను పునరుద్ధరిస్తున్నామన్నారు. ఏ వేళలో అయినా కరెంట్ లోపాలు, సమస్యలు వస్తే కందుకూరు, మహేశ్వరం, తుక్కు గూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వారు మామిడిపల్లి, మల్లాపూర్, బాలాపూర్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్‌కు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అంతేకాకుండా కరెంట్ డిమాండు దృష్టిలో పెట్టుకుని అత్యవసర వేళలో ప్రజల సౌకర్యార్థం సంచార ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచుతామని ఏడీఈ శంకర్ వివరించారు. కరెంట్ సమస్యలు వస్తే 9490153575 సమాచారం ఇవ్వాలన్నారు.

## ఆర్జే శేఖర్‌బాషాపై మరో కేసు నమోదు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్):** లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయి అరెస్ట్ అయి జ్యూడిషియల్ రిమాండ్‌కు వెళ్లారు. అలాగే బిగ్ బాస్ ఫేమ్,ఆర్జే శేఖర్ భాషాపై కూడా లావణ్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా.. శేఖర్ బాషాపై నార్సింగి పోలీస ్ స్టేషన్‌లో మరో కేసు నమోదు అయ్యింది. శేఖర్ బాషాపై కొరియోగ్రాఫర్ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై షష్టి వర్మ గతంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జానీ మాస్టర్ కేసులో విచారణ జరుగుతుండగా తన వ్యక్తిగత కాల్ రికార్డు లీక్ చేశాడని షష్టి వర్మ ఫిర్యాదులో పేర్కొంది. తన పరువుకు భంగం వాటిల్లేలా, కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌లో మాట్లాడుతున్నాడని మహిళా కొరియోగ్రాఫర్ క్లంపైట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశంతో ప్రైవేటు కాల్ రికార్డ్‌లు లీక్ చేశాడని ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. శేఖర్ బాషా వ్యక్తిగత మొబ్కెల్‌తో పాటు, అతనితో ఉన్న ఇతర ఎలక్ట్రానిక్ డివైజెస్‌లు సీజ్ చేయాలని బాధితురాలు కోరింది. దీంతో శేఖర్ బాషాపై బీఎన్‌ఎస్ యాక్ట్ సెక్షన్ 79 ,67, ఐటీ యాక్ట్ 72 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు శేఖర్ బాషాపై లావణ్య ఫిర్యాదు చేయడంతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు పోలీసులు. లావణ్యను ఉద్దేశపూర్వకంగానే డ్రగ్స్ కేసులో ఇరికించాలని ఇటు మస్తాన్ సాయి, శేఖర్ బాషా ప్రయత్నం చేశారంటూ ఓ ఆడియో పోలీసులకు ఇవ్వడంతో శేఖర్ బాషాపై కేసు నమోదు అయ్యింది.

# మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని కోరిన నార్సింగి పోలీసులు





హైదరాబాద్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్): మస్తాన్ సాయి కేసులో పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. దీనిలో భాగంగా మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు కోరారు. ఇందులో లోతైన దర్యాప్తు చేయాలని భావిస్తున్న పోలీసులు.. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే మస్తాన్ సాయి హార్డ్ డిస్క్లో వందలాది వీడియోస్ను గుర్తించిన పోలీసులు.. మొబైల్ను సీజ్ చేశారు. మస్తాన్ సాయి స్నేహితుడు కాజాను అరెస్ట్ చేసి 41 నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ టెస్ట్లోనూ మస్తాన్ సాయికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. మస్తాన్ సాయి మొబైల్లో వేలాదిమంది అమ్మాయిల కాంటాక్ట్ లిస్ట్ ఉన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని ఆరా పోలీసులు ఆరా తీయనున్నారు. నగ్న వీడియోలు, డ్రగ్స్ వ్యవహారంపై నార్సింగి పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా.. మస్తాన్ సాయి కొంతమంది యువతులను ట్రాప్ చేసి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్మెయిల్ పాల్పడ్డాడని అభియోగాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు పోలీసులు. మరోవైపు మస్తాన్ సాయి డ్రగ్స్ వ్యవహారం కూడా బయటపడిరది. వీకెండ్స్లో తన ఫ్లాట్లో డ్రగ్స్ పార్టీలు చేసేవాడని.. దీనికి సంబంధించిన వీడియోలను కూడా పోలీసులు సేకరించారు. డ్రగ్స్, నగ్న వీడియోలకు సంబంధించి పూర్తి స్థాయిలో నార్సింగ్ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు.. మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్కు కూడా తరలించారు. అయితే జ్యుడిషియల్ రిమాండ్కు తరలించే క్రమంలో మస్తాన్ సాయికి కాజా అనే యువకుడికి డ్రగ్ టెస్ట్ చేయడంతో ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. ఈ క్రమంలో డ్రగ్ కోణాలపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని పోలీసులు భావిస్తున్నారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్, మొబైల్ను సీజ్ చేసిన పోలీసులు... వాటిని ఎఫ్ఎస్ఎల్కు పంపించారు. వచ్చే వారంలో ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వచ్చే అవకాశం ఉంది. ఈ రిపోర్టుపై, వారంతరాల్లో డ్రగ్స్ పార్టీలపై మస్తాన్ను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపే అవకాశం ఉంది. నార్సింగ్ పోలీసులు వారం రోజుల పాటు కస్టడీకి కోరినప్పటికీ కోర్టు ఎన్నిరోజుల పాటు కస్టడీకి అనుమతిస్తుంది అనేది మరికాసేపట్లో తెలియనుంది.

# అంబేద్కర్ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్



న్యూఢల్లీ,ఫిబ్రవరి6(నినాదం న్యూస్): రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్ను ఓడిరచేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు.. కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడిరది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు..మేం స్కిల్ డెవలప్మెంట్తో వెనుకబడి వర్గాల జీవితా లను మెరుగుపరిచే ప్రయ త్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసు కున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్కా సాత్ సబ్కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్ను నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్లో పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం వెల్లడించారు.

# గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామనలేదు

**-కేవలం నిర్మాణ పనులకు మాత్రమే చేస్తామన్నాం**

**-విమర్శల నేపథ్యంలో శ్వేతసౌధం వివరణ**

వాషింగ్టన్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్): గాజాను స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సర్వత్రా సంచలనం సృష్టించింది. దీనికితోడు అక్కడి పాలస్తీనా వాసులను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తామని బాంబు పేల్చారు. దీనిని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అమెరికా నాలుక కరుచుకుంది. దీనిపై వివరణ ఇచ్చుకుంది. ముఖ్యంగా మిత్ర దేశాలైన సౌదీ, జోర్డాన్లు కూడా దీనిని వ్యతిరేకించాయి. దీంతో అమెరికా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. తాజాగా శ్వేతసౌధం ప్రతినిధి కారోల్కెన్ లెవెట్ట్ దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరించారు. తాత్కాలికంగా మాత్రమే వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తామని చెప్పారు. 'ట్రంప్ దీనిని చాలా స్పష్టంగా చెప్పారు. పాలస్తీనా శరణార్థులకు ఈ ప్రాంతంలో మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్లు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్నిర్మించగలం. ఈ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడు ఓ స్పష్టతనిచ్చారు. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయటకు తరలిస్తారు. ఆ ప్రదేశం మొత్తం శిథిల భవనాలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ ప్రదేశం మనుషులకు నివాసయోగ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో వారిని అక్కడే ఉండాలనడం దారుణం. అదే సమయంలో అమెరికా దళాలు అక్కడికి వెళ్ల కూడదన్న దానికి ట్రంప్ కట్టుబడి లేరు. గాజా పునర్నిర్మాణంలో అమెరికా భాగం కావాలని బలంగా కోరుకుంటు న్నారు. ఈ ప్రాంతంలో స్థిరత్వాన్ని కొనసాగించాల నుకొంటున్నారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ట్రంప్ ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ డీల్ మేకర్. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు' అని ఆమె వెల్లడిరచారు. బందీలు మొత్తాన్ని విడిపించడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు. గాజా నియంత్రణను మరోసారి హమాస్ చేతికి వెళ్లనీయమని తేల్చిచెప్పారు. గాజాలో పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ట్రంప్తో భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరూ శ్వేతసౌధంలో సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. గాజాలో ఉన్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనావాసులంతా పశ్చిమాసి యాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడితే గాజా ప్రాంతానికి అమెరికా బాధ్యత తీసుకుని, దాన్ని పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

## ప్రతీకారేచ్ఛలో మావోయిస్టులు

**-సామాన్య గిరిజనులపై దాడులు**

**-ఇన్ఫార్మర్ నెపంతో వరుసగా హత్యలు**

రాయపూర్,ఫిబ్రవరి6(నినాదం న్యూస్): గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారా అన్న అనుమానం కలుగుతోంది. తమ అనుపానాలు పోలీసులకు ఎలా చేరుతున్నాయన్న కక్షలో అనుమానం ఉన్న వారిని మట్టుపెడుతున్నారు. ఇది వారిలో ఫ్రస్టేషన్కు కారణంగా చెప్పుకోవాలి.

## టెట్ పరీక్షల్లో 83,711 మంది అభ్యర్థులు అర్హత

హైదరాబాద్, ఫిబ్రవరి6(నినాదం న్యూస్): రాష్ట్రంలో జనవరి 2 నుంచి జనవరి 20 వరకు 20 సెషన్స్లో టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. పరీక్షలకు 2,05,278 మంది హాజరయ్యారు. వీరిలో రెండు పేపర్లు కలిపి 83,711 (40.78 %) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఇందులో పేపర్-1లో 69,476 మంది అభ్యర్థులకుగాను 41,327 (59.48 %) మంది క్వాలిఫై అయ్యారు. ఇక పేపర్-2లో మ్యాథ్స్ అండ్ సైన్స్లో 69,390 మంది పరీక్షకు హాజరుకాగా.. 23,755 (34.24 %) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. సోషల్ స్టడీస్ పేపర్లో 66,412 మందికిగాను.. 18,629 (28.205 %) మంది అర్హత సాధించారు. మొత్తానికి పేపర్-1, పేపర్-2 రెండూ కలిపి 2,05,278 మంది పరీక్షలకు హాజరుకాగా.. 83,711 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణలో టెట్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ కీని విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్లు, సబ్జెక్టులవారీగా అధికారిక వెబ్సైట్లో ఆన్సర్ కీని అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయి. టెట్ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ జనవరి 24న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి జనవరి 25 నుంచి 27న సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించింది. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను ఓసీలకు 90గా, బీసీలకు 75గా, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 60గా నిర్ణయించారు. తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్సెట్, పీజీ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. త్వరలోనే దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు ఇతర వివరాలతో కూడిన వివరణాత్మక నోటిఫికేషన్లను సంబంధిత సెట్ కన్వీనర్లు ప్రకటించనున్నారు. టీజీ ఎప్సెట్-2025 ఫిబ్రవరి 20న, పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల కానుంది.

## వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీకాదు

న్యూఢల్లీ,ఫిబ్రవరి6(నినాదం న్యూస్): అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్క్రాఫ్ట్లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది.